ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంగ్రహం

సాధారణ పరిపాలన (ఓ.ఎం-II) శాఖ – హైదరాబాద్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఉన్న పాత ఫర్నిచర్ ను ముఖ్య మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హై కోర్ట్ కొరకు తరలించుట – M/s.పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, కార్గో హ్యాండ్లింగ్ సర్వీసెస్, హైదరాబాద్ వారి ద్వారా ఫర్నిచర్ ను తరలించుట – చెల్లింపుల కొరకు రూ. 29,500/- మంజూరు చేయుటకు – ఆదేశములు – జారీచేయుట.

సాధరణ పరిపాలన (ఓ.ఎం-II)

జి.ఓ.ఆర్ టి.నెం.133 తేది: 17.01.2019,

క్రింది వాటిని పరిశీలించండి:

1. M/S పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, హైదరాబాద్ వారి ఇచ్చిన ఇన్ వాయిస్, తేదీ : 31.12.2018.
2. ప్రభుత్వం వారి లేఖ నం. జిఏడి01-ఓపిఓఎం0ఎంఎల్‌డిజి(బిఎంఎస్)22/2018-ఓఎం-II, తేది: 30.12.2018.

&&&&

ఉత్తర్వులు:

పైన తెలిపిన 2వ సూచికలోని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, M/S పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, కార్గో హ్యాండ్లింగ్ సర్వీసెస్, హైదరాబాద్ వారు హైదరాబాద్ లో ని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఉన్న పాత ఫర్నిచర్ ను విజయవాడ లోని ముఖ్య మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హై కోర్ట్ కు అవరసరమైన ఫర్నిచర్ ను 19 అడుగులు గల కంటైనర్ లో తరలించినారు మరియు దీనికిగాను రూ. 29,500/- ల బిల్లును అడ్వాన్సు స్టాంప్ రిసీప్ట్ తో మొత్తం రూ. 29,500/- లకు చెల్లింపు కొరకు సమర్పించినారు.

2. ప్రభుత్వం వారు బాగా పరిశీలించిన తరువాత, రూ. 29,500/- (అక్షరాల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) లను M/S పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, హైదరాబాద్ వారికి, హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఉన్న పాత ఫర్నిచర్ ను, విజయవాడ లోని ముఖ్య మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హై కోర్ట్ కు కొరకు పాకింగ్, లోడింగ్, ఆన్ లోడింగ్ మరియు తరలించుటకు గాను మంజూరు చేయడమైనది.

3. పేరా (2)లో ఆమోదించిన ఖర్చులు "హెడ్.ఆఫ్.ఎకౌంటు 2052-సచివాలయ సాధారణ సర్వీసులు 090-సచివాలయం - ఎస్-హెచ్(04). - సాధారణ పరిపాలన శాఖ 130 - కార్యాలయ ఖర్చులు - 132- ఇతర కార్యాలయ ఖర్చుల" పద్దు క్రింద ఉంచడమైనది.

4. పేరా (2)లో మంజూరయిన మొత్తాన్ని సాధారణ పరిపాలన(క్లెయిమ్స్-సి) శాఖ వారు, M/s పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, హైదరాబాద్ వారి, రంగారెడ్డి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతా నెం .100010203012214 , ఐ.ఎఫ్.ఎస్.సి.కోడ్- KKBK0RRUB01, కొత్తపేట బ్రాంచ్ ,హైదరాబాద్ కు జమచేయవలసినడదిగా కోరుచున్నాము.

5. ఈ ఉత్తర్వులకు, అమలులో ఉన్న నియమాల ప్రకారం ఆర్థిక శాఖ యొక్క సమ్మతి అవసరం లేదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి:

సాధారణ పరిపాలన శాఖ (సి.క్లెయిమ్స్),

M/s పీకాక్ ప్యాకర్స్ & మూవర్స్, కార్గో హ్యాండ్లింగ్ సర్వీసెస్, హైదరాబాద్,

ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, సచివాలయం, వెలగపూడి,

పిఎస్, ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారికి

ఎస్.ఎఫ్/ఎస్.సి.

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి